30-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీకు సంతోషము ఉండాలి - దుఃఖాన్ని హరించే బాబా మమ్మల్ని సుఖధామములోకి తీసుకువెళ్ళేందుకు వచ్చారు, మేము స్వర్గములోని దేవతలుగా అవ్వనున్నాము అని"

ప్రశ్న:- పిల్లలు యొక్క ఏ స్థితిని చూస్తూ తండ్రికి చింత కలగదు - ఎందుకు?

జవాబు:- కొందరు పిల్లలు ఫస్ట్ క్లాస్ అయిన సుగంధమయమైన పుష్పాలుగా ఉన్నారు, మరికొందరిలో కొద్దిగా కూడా సుగంధము లేదు, కొందరి అవస్థ చాలా బాగా ఉంటుంది, కొందరు మాయ తుఫానులతో ఓడిపోతారు - ఇవన్నీ చూస్తూ కూడా తండ్రికి చింత కలగదు ఎందుకంటే ఇక్కడ సత్యయుగ రాజధాని యొక్క స్థాపన జరుగుతోందని తండ్రికి తెలుసు. అయినా కానీ తండ్రి శిక్షణను ఇస్తారు - పిల్లలూ, ఎంత వీలైతే అంత స్మృతిలో ఉండండి, మాయ తుఫానులకు భయపడకండి.

ఓం శాంతి. మధురాతి మధురమైన అనంతమైన తండ్రి మధురాతి మధురమైన పిల్లలకు కూర్చొని అర్థం చేయిస్తారు. వీరు చాలా మధురాతి మధురమైన తండ్రి అని మీరు అర్థం చేసుకున్నారు కదా. అలాగే శిక్షణనిచ్చే టీచర్ కూడా చాలా మధురాతి మధురమైనవారు. ఇక్కడ మీరు కూర్చున్నప్పుడు మీకు ఇది గుర్తుండాలి - వీరు చాలా మధురాతి మధురమైన తండ్రి, వీరి ద్వారా స్వర్గ వారసత్వం లభించనున్నది అని. ఇక్కడైతే వేశ్యాలయములో కూర్చున్నారు. వీరు ఎంత మధురమైన తండ్రి. ఆ సంతోషము హృదయములో ఉండాలి. తండ్రి మనల్ని అర్ధకల్పం కొరకు సుఖధామములోకి తీసుకువెళ్ళనున్నారు. వారు దుఃఖాన్ని హరించనున్నారు. ఒకటేమో వారు తండ్రి, మళ్ళీ తండ్రి టీచరుగా కూడా అవుతారు. మనకు మొత్తం సృష్టి చక్ర రహస్యాన్ని అర్థం చేయిస్తారు, దీనిని ఇంకెవ్వరూ అర్థం చేయించలేరు. ఈ చక్రము ఎలా తిరుగుతుంది, 84 జన్మలను ఎలా దాటుతాము, ఇదంతా చిటికెలో అర్థం చేయిస్తారు, అంతేకాక వారు తమతోపాటు కూడా తీసుకువెళ్తారు. ఇక్కడైతే ఉండేది లేదు. ఆత్మలందరినీ తమతోపాటు తీసుకువెళ్తారు. ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయి. ఎంతో గడిచిపోయింది, ఇంకా కొద్దిగా మాత్రమే మిగిలి ఉంది... అని కూడా అంటారు. ఇంకా కొద్ది సమయం మాత్రమే ఉంది, అందుకే త్వరత్వరగా నన్ను స్మృతి చేసినట్లయితే మీ జన్మజన్మాంతరాల పాపాల భారమేదైతే జమ అయ్యిందో అదంతా అంతమవ్వగలదు. మాయ యుద్ధము నడుస్తూ ఉంటుంది. మీరు నన్ను స్మృతి చేస్తే మాయ ఆ స్మృతి చేయడం నుండి తప్పించేస్తుంది. ఇది కూడా బాబా ముందే చెప్తారు, అందుకే ఎప్పుడూ ఆలోచించకూడదు. ఎన్ని సంకల్పాలు, వికల్పాలు, తుఫానులు వచ్చినా, మొత్తం రాత్రంతా సంకల్పాలతో నిద్ర దూరమైపోయినా, భయపడకూడదు, ధైర్యంగా ఉండాలి. బాబా ముందే చెప్తున్నారు, ఇవి తప్పకుండా వస్తాయి, స్వప్నాలు కూడా వస్తాయి, ఈ విషయాలకు భయపడకూడదు. ఇది యుద్ధ మైదానము కదా. ఇవన్నీ వినాశనమవ్వనున్నాయి. మీరు మాయను జయించేందుకు యుద్ధం చేస్తారు, అంతేకానీ ఇందులో శ్వాసను ఆపివేయడం మొదలైనవి చేయకూడదు. ఆత్మ ఎప్పుడైతే శరీరములో ఉంటుందో అప్పుడు శ్వాస నడుస్తుంది. ఇందులో శ్వాస మొదలైనవాటిని ఆపివేసే ప్రయత్నం కూడా చేయకూడదు. హఠయోగము మొదలైనవాటిలో ఎంతగా కష్టం తీసుకుంటూ ఉంటారు. బాబాకు అనుభవముంది. కొద్ది-కొద్దిగా నేర్చుకునేవారు, కానీ ఖాళీ కూడా ఉండాలి కదా. ఈ రోజుల్లో మీతో కూడా అంటారు కదా - మీ జ్ఞానం చాలా బాగుంది కానీ ఖాళీ ఎక్కడుంది, ఇన్ని ఫ్యాక్టరీలు ఉన్నాయి, ఇవి ఉన్నాయి, అవి ఉన్నాయి... అని అంటారు. మీకు తండ్రి చెప్తున్నారు - మధురాతి మధురమైన పిల్లలూ, ఒకటేమో తండ్రిని స్మృతి చేయండి, ఇంకొకటి చక్రాన్ని స్మృతి చేయండి, అంతే. ఇదేమైనా కష్టమా?

సత్య, త్రేతాయుగాల్లో వీరి రాజ్యముండేది, ఆ తర్వాత ఇస్లాములు, బౌద్ధులు మొదలైనవారి వృద్ధి జరుగుతూ వచ్చింది. దేవతలు తమ ధర్మాన్ని మర్చిపోయారు. స్వయాన్ని దేవీ-దేవతలుగా పిలుచుకోలేరు ఎందుకంటే అపవిత్రులుగా అయిపోయారు. దేవతలైతే పవిత్రముగా ఉండేవారు. డ్రామా ప్లాన్ అనుసారంగా వారు మళ్ళీ హిందువులుగా పిలుచుకోవడం మొదలుపెడతారు. వాస్తవానికి హిందూ ధర్మమంటూ ఏదీ లేదు. హిందుస్థాన్ అన్న పేరు తర్వాత వచ్చింది. దాని యథార్థమైన పేరు భారత్. భారత మాతలకు జై అని అంటారే కానీ హిందుస్థాన్ మాతలకు అని అంటారా. భారత్ లోనే ఈ దేవతల రాజ్యం ఉండేది. భారత్ కే మహిమ చేస్తారు. కావున తండ్రిని ఏ విధముగా స్మృతి చేయాలి అనేది తండ్రి పిల్లలకు నేర్పిస్తున్నారు. తండ్రి ఇంటికి తీసుకువెళ్ళేందుకే వచ్చారు. ఎవరిని? ఆత్మలను. మీరు ఎంతగా తండ్రిని స్మృతి చేస్తారో అంతగా మీరు పవిత్రముగా అవుతారు. పవిత్రముగా అవుతూ వెళ్ళినట్లయితే ఇక శిక్షలు కూడా అనుభవించరు. ఒకవేళ శిక్షలు అనుభవించినట్లయితే పదవి తగ్గిపోతుంది, అందుకే ఎంతగా స్మృతి చేస్తారో

అంతగా వికర్మలు వినాశనమవుతూ ఉంటాయి. స్మృతి చెయ్యలేని పిల్లలు ఎంతోమంది ఉన్నారు. విసిగిపోయి వదిలేస్తారు, ఇక యుద్ధం చేయరు, అటువంటివారు కూడా ఉన్నారు. రాజధాని స్థాపనవ్వనున్నది అని భావించడం జరుగుతుంది. ఎంతోమంది ఫెయిల్ అవుతారు కూడా. పేద ప్రజలు కూడా కావాలి కదా. అక్కడ దుఃఖం ఉండదు కానీ పేదవారు మరియు షావుకార్లు అయితే ప్రతి చోటా ఉంటారు. ఇది కలియుగము, ఇక్కడ షావుకార్లు మరియు పేదలు, ఇరువురూ దుఃఖాన్ని అనుభవిస్తారు. అక్కడ ఇరువురూ సుఖంగా ఉంటారు. కానీ పేదవారు, షావుకార్లు అన్న భావన అయితే ఉంటుంది. దుఃఖము యొక్క మాట ఉండదు. ఇకపోతే నంబరువారుగా అయితే తప్పకుండా ఉంటారు. ఎటువంటి రోగాలూ ఉండవు, ఆయువు కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ దుఃఖధామాన్ని మర్చిపోతారు. సత్యయుగములో మీకు దుఃఖాలు గుర్తు కూడా ఉండవు. దుఃఖధామము మరియు సుఖధామము యొక్క స్మృతిని ఇప్పుడు తండ్రి కలిగిస్తారు. స్వర్గము ఉండేది అని మనుష్యులు అంటారు కానీ అది ఎప్పుడు ఉండేది, ఎలా ఉండేది? ఏమీ తెలియదు. లక్షల సంవత్సరాల విషయమైతే ఎవరికీ గుర్తుకురాదు. తండ్రి అంటారు, నిన్న మీకు సుఖము ఉండేది, మళ్ళీ రేపు ఉంటుంది. కావున ఇక్కడ కూర్చొని పుష్పాలను చూస్తూ ఉంటారు. ఈ పుష్పం బాగుంది, వీరు ఈ విధంగా శ్రమిస్తున్నారు, వీరు స్థిరంగా లేరు, వీరు రాతిబుద్ధిగా ఉన్నారు అని చూస్తూ ఉంటారు. తండ్రికి ఏ విషయం యొక్క చింతా ఉండదు. అయితే, పిల్లలు త్వరత్వరగా చదువుకుని షావుకార్లుగా అయిపోవాలి అని భావిస్తారు. చదివించాలి కూడా. పిల్లలుగా అయితే అయ్యారు కానీ త్వరగా చదువుకుని చురుకుగా అవ్వాలి. అంతేకాక ఎంతవరకు చదువుతున్నారు మరియు ఇతరులను చదివిస్తున్నారు, ఎటువంటి పుష్పాలుగా ఉన్నారు - అని తండ్రి కూర్చొని చూస్తూ ఉంటారు ఎందుకంటే ఇది చైతన్యమైన పుష్పాల తోట. పుష్పాలను చూస్తుంటే కూడా ఎంత సంతోషము కలుగుతుంది. బాబా స్వర్గ వారసత్వాన్ని ఇస్తారని పిల్లలు స్వయమూ అర్థం చేసుకున్నారు. తండ్రిని స్మృతి చేస్తూ ఉన్నట్లయితే పాపాలు అంతమవుతూ ఉంటాయి, లేకపోతే శిక్షలు అనుభవించి ఆ తర్వాత పదవిని పొందుతారు. దానిని దెబ్బలు తిని పదవిని పొందడం అని అంటారు. తండ్రిని ఎలా స్మృతి చేయండంటే, దానితో జన్మజన్మాంతరాల పాపాలు అంతమైపోవాలి. చక్రాన్ని తెలుసుకోవాలి కూడా. చక్రము తిరుగుతూ ఉంటుంది, అది ఎప్పుడూ ఆగిపోదు. పేను వలె నడుస్తూ ఉంటుంది, పేను అన్నింటికన్నా మెల్లగా నడుస్తూ ఉంటుంది. ఈ అనంతమైన డ్రామా కూడా చాలా మెల్లగా నడుస్తుంది. టిక్-టిక్ అంటూ ఉంటుంది. 5000 సంవత్సరాల్లో క్షణాలు, నిమిషాలు ఎన్ని ఉంటాయి, ఆ లెక్కను కూడా పిల్లలు వేసి పంపించారు. లక్షల సంవత్సరాల విషయమైనట్లయితే ఎవరూ లెక్క వేయలేరు. ఇక్కడ తండ్రి మరియు పిల్లలు కూర్చున్నారు. బాబా కూర్చుని ఒక్కొక్కరినీ చూస్తూ ఉంటారు - వీరు బాబాను ఎంతగా స్మృతి చేస్తున్నారు, జ్ఞానాన్ని ఎంతగా పొందారు, ఇతరులకు ఎంతగా అర్థం చేయిస్తున్నారు. వాస్తవానికి ఇది చాలా సహజము, కేవలం తండ్రి పరిచయాన్ని ఇవ్వండి. బ్యాడ్జి అయితే పిల్లల వద్ద ఉండనే ఉంది. వీరు శివబాబా అని చెప్పండి. కాశీకి వెళ్ళినప్పుడు కూడా శివబాబా, శివబాబా అని అంటూ తలచుకుంటారు, గట్టి-గట్టిగా పలుకుతూ తలచుకుంటూ ఉంటారు. మీరు సాలిగ్రామాలు. ఆత్మ చాలా చిన్నని సితార వంటిది, అందులో ఎంతటి పాత్ర నిండి ఉంది. ఆత్మ ఎప్పుడూ తరగదు, పెరగదు, వినాశనమవ్వదు. ఆత్మ అయితే అవినాశీ, అందులో డ్రామా పాత్ర నిండి ఉంది. వజ్రము అన్నింటికన్నా దృఢముగా ఉంటుంది, దాని అంతటి గట్టి రాయి ఇంకేదీ ఉండదు. రత్నాల వ్యాపారులకు అది తెలుసు. ఆత్మ గురించి ఆలోచించండి, అది ఎంత చిన్ననిది, అందులో ఎంతటి పాత్ర నిండి ఉంది! ఆ పాత్ర ఎప్పుడూ అరగదు. వేరే ఆత్మ ఏమీ ఉండదు. మనం తండ్రి, టీచర్, సద్గురువు అని పిలవ దగ్గ మనుష్యులు ఈ ప్రపంచంలో ఎవ్వరూ లేరు. వీరు ఒక్క అనంతమైన తండ్రి, వీరు శిక్షకుడు, అందరికీ మన్మనాభవ అని శిక్షణను ఇస్తారు. ఏ ధర్మంవారు కలిసినా వారితో ఇలా అనండి - మీరు అల్లాను స్మృతి చేస్తున్నారు కదా. ఆత్మలందరూ పరస్పరం సోదరులే. ఇప్పుడు తండ్రి శిక్షణను ఇస్తున్నారు - నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి. తండ్రే పతిత-పావనుడు. ఇలా ఎవరన్నారు? ఆత్మ. మనుష్యులు గానం చేసినా దాని అర్థము తెలియదు.

తండ్రి అంటారు - మీరందరూ సీతలు, నేను రాముడిని. భక్తులందరి సద్గతిదాతను నేనే. వారు సర్వులకూ సద్గతిని ఇస్తారు. ఇకపోతే అందరూ ముక్తిధామములోకి వెళ్ళిపోతారు. సత్యయుగములో వేరే ఏ ధర్మమూ ఉండదు, కేవలం మనమే ఉంటాము ఎందుకంటే మనమే తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటాము. ఇక్కడ చూడండి, ఎన్ని మందిరాలున్నాయి! ఈ ప్రపంచం ఎంత పెద్దది, ఇక్కడ ఏమేమి వస్తువులు ఉన్నాయి. అక్కడ ఇవేవీ ఉండవు. కేవలం భారత్ యే ఉంటుంది. ఈ రైళ్ళు మొదలైనవి కూడా ఉండవు, ఇవన్నీ అంతమైపోతాయి. అక్కడ రైళ్ళ యొక్క అవసరమే ఉండదు. చిన్న ఊరు ఉంటుంది. రైళ్లు అనేవి దూరదూరాల్లో ఉండే పల్లెలకు వెళ్ళేందుకు కావాలి. బాబా రిఫ్రెష్ చేస్తున్నారు. పిల్లల కోసం భిన్న-భిన్న పాయింట్లను అర్థం చేయిస్తూ ఉంటారు. మీరు ఇక్కడ కూర్చున్నారు, బుద్ధిలో మొత్తం జ్ఞానమంతా ఉంది. ఏ విధంగా పరమపిత పరమాత్మునిలో మొత్తం జ్ఞానమంతా నిండి ఉంది, దానిని

వారు మీకు అర్థం చేయిస్తూ ఉంటారు. ఉన్నతోన్నతమైన శాంతిధామములో ఉండే శాంతిసాగరుడు తండ్రే. ఆత్మలమైన మనమంతా కూడా అక్కడ స్వీట్ హోమ్ (మధురమైన ఇంట్లో) ఉండేవారమే. శాంతి కొరకు మనుష్యులు ఎంతగా కష్టపడుతూ ఉంటారు. సాధువులు కూడా - మనస్సుకు శాంతి ఎలా లభించగలదు? అని అంటూ ఉంటారు. ఏవేవో యుక్తులను రచిస్తారు. ఆత్మ అయితే మనస్సు, బుద్ధి సహితముగా ఉంటుందని, దాని స్వధర్మమే శాంతి అని అంటూ ఉంటారు. అసలు నోరే లేకపోతే, కర్మేంద్రియాలే లేకపోతే తప్పకుండా శాంతిగానే ఉంటుంది. ఆత్మలమైన మన నివాస స్థానము స్వీట్ హోమ్ (మధురమైన ఇల్లు), అక్కడ పూర్తి శాంతి ఉంటుంది. మళ్ళీ అక్కడి నుండి మనం మొదట సుఖధామములోకి వస్తాము. ఇప్పుడైతే ఈ దుఃఖధామము నుండి సుఖధామములోకి ట్రాన్స్ఫర్ అవుతాము. తండ్రి పావనముగా తయారుచేస్తున్నారు. ఇది ఎంత పెద్ద ప్రపంచము. ఇన్ని అడవులు మొదలైనవేవీ అక్కడ ఉండవు. ఇన్ని పర్వతాలు మొదలైనవేవీ ఉండవు. మన రాజధాని ఉంటుంది. స్వర్గము యొక్క చిన్న మోడలును ఏ విధంగా తయారుచేస్తారో అలాగే చిన్న స్వర్గము ఉంటుంది. ఏ అద్భుతము జరగనున్నదో చూడండి. ఎంత పెద్ద సృష్టి ఉంది, ఇక్కడైతే అందరూ పరస్పరం కొట్లాడుకుంటూ ఉంటారు. ఆ తర్వాత ఇంతటి పెద్ద ప్రపంచమంతా అంతమైపోతుంది, మన రాజ్యం మాత్రం మిగిలి ఉంటుంది. ఇదంతా అంతమై ఎక్కడికి పోతుంది. సముద్రములోకి, భూమిలోకి వెళ్ళిపోతుంది. నామ-రూపాలు కూడా మిగలవు. సముద్రములోకి ఏ వస్తువులైతే వెళ్తాయో అవి లోపలే అంతమైపోతాయి. సాగరము పూర్తిగా మింగేస్తుంది. తత్వాలు తత్వాలలో, మట్టి మట్టిలో కలిసిపోతుంది. ఇక ప్రపంచమే సతోప్రధానముగా అయిపోతుంది, ఆ సమయంలో దానిని కొత్త సతోప్రధాన ప్రకృతి అని అంటారు. అక్కడ మీకు సహజసిద్ధమైన సౌందర్యము ఉంటుంది. లిప్ స్టిక్ మొదలైనవాటినేమీ వేసుకోరు. కావున పిల్లలైన మీరు సంతోషించాలి. మీరు స్వర్గములోని దేవతలుగా అవుతారు.

జ్ఞాన స్నానం చేయకపోతే దేవతలుగా అవ్వరు. ఇంకే ఉపాయమూ లేదు. తండ్రి అయితే సదా సుందరమైనవారు, ఆత్మలైన మీరు నల్లగా అయిపోయారు. ప్రియుడైతే చాలా సుందరమైన యాత్రికుడు, వారు వచ్చి మిమ్మల్ని సుందరముగా తయారుచేస్తారు. తండ్రి అంటారు, నేను ఇతనిలోకి ప్రవేశించాను, నేనెప్పుడూ నల్లగా అవ్వను. మీరు నల్లగా ఉన్నవారి నుండి సుందరముగా అవుతారు. సదా సుందరముగా ఉండేవారైతే ఒక్క యాత్రికుడే. ఈ బాబా నల్లగా మరియు సుందరముగా అవుతారు. మీరు అందరినీ సుందరముగా తయారుచేసి మీతోపాటు తీసుకువెళ్తారు. పిల్లలైన మీరు సుందరముగా అయి ఇతరులందరినీ కూడా సుందరముగా తయారుచేయాలి. తండ్రి అయితే శ్యామసుందరునిగా అవ్వరు. గీతలో పొరపాటు చేసేసారు, తండ్రికి బదులుగా శ్రీకృష్ణుని పేరును వేసేసారు, దీనినే ఏకైక పొరపాటు అని అంటారు. మొత్తం విశ్వమంతటినీ సుందరముగా తయారుచేసేవారు శివబాబా, వారికి బదులుగా ఎవరైతే స్వర్గములో మొదటి నెంబరులో సుందరముగా అవుతారో అతని పేరును వేసేసారు, కానీ ఇది ఎవరూ అర్థం చేసుకోరు. భారత్ మళ్ళీ సుందరముగా అవ్వనున్నది. వారైతే 40,000 సంవత్సరాల తర్వాత స్వర్గము తయారవుతుంది అని భావిస్తారు కానీ మీరు చెప్తారు, మొత్తం కల్పమే 5000 సంవత్సరాలు ఉంటుంది. తండ్రి ఆత్మలతో మాట్లాడుతారు. నేను అర్ధకల్పపు ప్రియుడిని అని చెప్తారు. మీరు నన్ను - ఓ పతిత పావనా రండి, మీరు వచ్చి ఆత్మలమైన, ప్రేయసులమైన మమ్మల్ని పావనంగా తయారుచేయండి అని పిలుస్తూ వచ్చారు. కావున వారి మతముపై నడవాలి, కృషి చేయాలి. బాబా ఏమీ మీరు వ్యాపారాలు మొదలైనవి చేయకండి అని చెప్పరు, అలా కాదు. అవన్నీ చేయాలి. గృహస్థ వ్యవహారములో ఉంటూ, పిల్లా-పాపలు మొదలైనవారిని సంభాళిస్తూ కేవలం స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్ను స్మృతి చేయండి ఎందుకంటే నేను పతిత-పావనుడిని. పిల్లలను సంభాళించండి, కానీ ఇక మున్ముందు పిల్లలను పుట్టించకండి, లేకపోతే వారే గుర్తుకువస్తూ ఉంటారు. వీరంతా ఉంటూ కూడా వీరిని మర్చిపోవాలి. ఏదైతే మీరు చూస్తున్నారో, అదంతా అంతమైపోనున్నది. శరీరము అంతమైపోతుంది. తండ్రి స్మృతితో ఆత్మ పవిత్రముగా అవుతుంది, అప్పుడు శరీరము కూడా కొత్తగా లభిస్తుంది. ఇది అనంతమైన సన్యాసము. తండ్రి కొత్త ఇంటిని నిర్మిస్తారు కావున ఇక పాత ఇంటి నుండి మనస్సు తొలగిపోతుంది. స్వర్గములో లేనిదంటూ ఏముంది? అపారమైన సుఖాలు ఉంటాయి. స్వర్గము ఇక్కడ ఉంటుంది. దిల్వాడా మందిరం కూడా పూర్తి స్మృతిచిహ్నమే. కింద తపస్య చేస్తున్నారు, మరి స్వర్గాన్ని ఎక్కడ చూపించాలి? కావున దానిని పైన చూపించారు. కింద రాజయోగ తపస్యను చేస్తున్నారు, పైన రాజ్యపదవి ఉంది. ఇది ఎంత చక్కటి మందిరము. పైన అచల్ ఘర్ ఉంది, అక్కడ బంగారు మూర్తులు ఉన్నాయి, అంతకంటే పైన గురు శిఖర్ ఉంది. గురువు అందరికన్నా పైన కూర్చున్నారు. ఉన్నతోన్నతమైనవారు సద్గురువు. మళ్ళీ మధ్యలో స్వర్గాన్ని చూపించారు. కావున ఈ దిల్వాడా మందిరము పూర్తి స్మృతిచిహ్నము. రాజయోగాన్ని మీరు నేర్చుకుంటారు, తర్వాత స్వర్గము ఇక్కడ ఉంటుంది. దేవతలు ఇక్కడ ఉండేవారు కదా. కానీ వారి కొరకు పావన ప్రపంచం ఇప్పుడు

తయారవుతోంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ కనులతో అన్నీ చూస్తూ వీటిని మర్చిపోయే అభ్యాసము చేయాలి. పాత ఇంటి నుండి, ప్రపంచము నుండి మనస్సును తొలగించుకోవాలి. కొత్త ఇంటిని స్మృతి చేయాలి.

2. జ్ఞాన స్నానము చేసి సుందరమైన దేవతలుగా అవ్వాలి. ఏ విధంగా తండ్రి సుందరమైన తెల్లని యాత్రికునిగా ఉన్నారో, అలా వారి స్మృతితో ఆత్మను నలుపు నుండి తెలుపుగా చేసుకోవాలి. మాయ యుద్ధానికి భయపడకూడదు, విజయులుగా అయి చూపించాలి.

వరదానము:- మహాదానులుగా అయ్యి విశాల హృదయముతో సంతోషపు ఖజానాను పంచే మాస్టర్ దయా హృదయ భవ

లోకులు అల్పకాలికమైన సంతోషాన్ని ప్రాప్తి చేసుకునేందుకు ఎంత సమయాన్ని మరియు ధనాన్ని ఖర్చు చేస్తారు, అయినా కానీ సత్యమైన సంతోషము లభించదు, ఇటువంటి అవసరమున్న సమయములో ఆత్మలైన మీరు మహాదానులుగా అయ్యి విశాల హృదయముతో సంతోషాన్ని దానం చెయ్యాలి. దీని కొరకు దయా హృదయము యొక్క గుణాన్ని ఇమర్జ్ చేయండి. మీ జడ చిత్రాలు వరదానాలను ఇస్తున్నాయి కావున మీరు కూడా చైతన్యములో దయా హృదయులుగా అయి పంచుతూ వెళ్ళండి, ఎందుకంటే వారు పరవశ ఆత్మలు. ఎప్పుడూ కూడా - వీళ్ళు అయితే వినసే వినరు అని ఆలోచించకండి, మీరు దయా హృదయులుగా అయి ఇస్తూ వెళ్ళండి. మీ శుభ భావన వారికి తప్పకుండా ఫలాన్ని ఇస్తుంది.

స్లోగన్:- యోగము యొక్క శక్తి ద్వారా ప్రతి కర్మేంద్రియాన్ని ఆర్డరులో నడిపించేవారే స్వరాజ్య అధికారులు.